20-11-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 63 సంచిక : 47 విడిప్రతి : రు. 2.00

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు. ఫోన్ : 23649
లామినేషన్ సౌకర్యము కలదు.

## 'జయ' బుజ్జగింపు జనార్ధన తరమా?

కాంగ్రెస్ జాతీయ రాజకీయాల్లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి అవసరం అనివార్యంగా కనిపిస్తోంది. నెలరోజుల వ్యవధిలోనే కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాల్ని ఒంటిచేత్తో విజయవంతం చేసిన జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా వున్న [illegible] రెండు నెలల్లో సమర్థుడైన పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యమంత్రి బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత కాస్తంత విశ్రాంతి తీసుకుంటున్న జనార్ధనరెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం తిరిగి చేతినిండా పని పెట్టినట్లు కనిపిస్తోంది.

తమిళనాడులో చెట్టపట్టాలు వేసుకొని 'నీవు లేక నేను లేను' అన్నట్లుండిన కాంగ్రెస్ పార్టీకి, జయలలిత అన్నాడిఎంకె పార్టీకి మధ్య ఇటీవల కొంత కాలంగా సంబంధాలు అంతంత మాత్రంగా వున్నాయి. తమిళనాడులో తన ఏకచ్ఛత్రాధిపత్యాన్ని సహించలేని పి.వి.నరసింహారావు తన కుర్చీకింద 'పొగ' పెడుతున్నాడని జయలలిత భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జయలలిత కాంగ్రెస్ గుడారాన్ని వదిలి, బిజెపి పట్ల మొగ్గు చూపటం ప్రారంభించింది. దీనితో కంగారెత్తిన కాంగ్రెస్ అధిష్టానం జయలలితకు సన్నిహితుడైన జనార్ధనరెడ్డిని రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో 'జయ'ను వదులుకొని తమిళనాట రాజకీయం చేయటం అంత మంచిది కాదని భావిస్తున్న అధిష్టానం, ఎలాగైనా 'జయ'ను ఒప్పించి ఆమెను తిరిగి కాంగ్రెస్ గూటిలోకి తెచ్చే [illegible]

కొరవ 6 పేజీలో

**పదవిలో లేకున్నా బాధ్యతలు మిన్న**

## సినిమా మోజులో సారాకు వీడ్కోలు - తమ్ముళ్ల గగ్గోలు!

"సారాయి పైటింగు
సినిమా షూటింగు
చిత్రమా చీటింగు
ఓ కూనలమ్మా!"

నందమూరి తారక రాముడు ప్రస్తుతం 'సారా' వ్యతిరేక ప్రచారానికి తెరదించి, శ్రీనాథ కవి సార్వభౌముడిగా 'నటించడం' తెలుగు దేశం నాయకులకు నచ్చటం లేదు. సారాయి వ్యతిరేక ఉద్యమం ద్వారా ప్రజల్లోకి వెళ్లి పూర్వవైభవాన్ని పొందే 'బంగారం' వంటి అవకాశాన్ని రామారావు తన 'సినిమా పిచ్చితో' బూడిద పాలు చేస్తున్నాడని పార్టీలోని తమ్ముళ్ళంతా నెత్తినోరు బాదుకుంటున్నారు. సాధారణ ఎన్నికలు మరో రెండేళ్లకు గాని జరుగవు. ఈలోగా 'సారా' వంటి ఉద్యమాలతో పార్టీని బ్రతికించు కోకపోతే ఎదురు దెబ్బ తప్పదని అల్లుళ్లతో పాటు ఆ పార్టీ అగ్రనాయకులంతా అభిప్రాయ పడుతున్నారు. అయితే రామారావు మనోగతం మరోలా వుంది. ఉద్యమాలు, ప్రచారాలు తాత్కాలిక ప్రయోజనాలకే పరిమితమని ఎన్టీఆర్ గట్టిగా నమ్ముతున్నారట. తనను ఏ సినిమా గ్లామర్ అయితే ముఖ్యమంత్రిని చేసిందో, తిరిగి ఆ గ్లామర్ తోనే పదవి

కొరవ 6 పేజీలో

ఉత్పత్తి ప్రారంభించిన రెండవ సంవత్సరమే రు52.35లక్షల లాభములు.
రు25లక్షల రిజర్వు నిధులు సాధించగలిగింది మా "శ్రీ శక్తి ఆగ్రో ఆయిల్స్ లిమిటెడ్"
ఈ పటిష్ఠమైన పునాదిపై, భవిష్యత్ ప్రణాళికను రూపొందించి ద్విగుణీకృత వుత్సాహంతో,
విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టాం. మీ ముందుకు వస్తున్నాం
మాతో చేయి కలపండి
ప్రగతి పథాన పయనిద్దాం
'శక్తి' వాటా

శక్తివంతమైన వాటా
శ్రీ శక్తి ఆగ్రో ఆయిల్స్ లిమిటెడ్
నరసింహస్వామి కొండ రోడ్డు, నెల్లూరు-524 004
ROOPA ADS

# పినాకిని తీరం

## వేమారెడ్డి మారుతాడా!

శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయాన్ని గూర్చిన వార్తలు, ఊహాగానాలే జిల్లాలో ప్రధానంగా చర్చనీయాంశాలుగా వున్నాయి. ఇంత కాలం నుండి లేకుండా ఇవి ఇప్పుడే ఎందుకు జరుగుతున్నాయి? పత్రికలు సృష్టించి ప్రచారం చేసి పెద్దవి గావించాయా? లేక వీటిలో నిజమేమైనా వుందా? నిప్పు లేకుండా పొగ వస్తుందా? జనార్దనరెడ్డి నుండి రామచంద్రారెడ్డి దూరం కాగలడా?

జనార్దన రెడ్డి మీద రామచంద్రారెడ్డికి అసంతృప్తులున్నాయి- మనకు తెలిసినవి కొన్ని, మనకు తెలియనివి మరి కొన్ని; ఆయన బయటకు వెళ్లగ్రక్కేవి కొన్ని, చెప్పనివి, చెప్పలేనివి మరికొన్ని! రాష్ట్ర బ్యాంకు అధ్యక్షత ఇవ్వలేదనేది పెద్ద అసంతృప్తి; జిల్లా బ్యాంక్ ప్రెసిడెంటు పదవి కూడా విధిలేని పరిస్థితుల్లో ఇవ్వాలనేది పెద్ద విరుపు. గూడూరు మార్కెటింగ్ కమిటీని తన అభ్యర్థికి కాకుండా, జనార్దన రెడ్డి తన అభ్యర్థికి ఇమ్మనున్నాడనేది ఒక కొరత. గూడూరుకు కూడా రాజ్యలక్ష్మమ్మ ప్రాకుతున్నదని ఒక కష్టం. తన అనుయాయి లెవ్వరికి - సి.సి.ఆర్‌కు కూడా -ఏ పదవీ ఇవ్వలేదనేది ఒక బాధ. తన వ్యతిరేకులకు ఎవి, వేటు ఇస్తున్నాడనేది ఒక కోపం. ఇటువంటి వన్నీ మాటల సందర్భంలో వేమారెడ్డి నుండి బయటపడేవి. ఇక బయటకు చెప్పుకోలేనివి, చెప్పనివి ఎన్నివున్నాయో ఎవరికి తెలుసు?

రెవిన్యూ మంత్రిగా తనకు జనార్దనరెడ్డి ఇచ్చిన విలువ, ప్రాధాన్యత ముఖ్యమంత్రిగా ఇవ్వలేదనే అసంతృప్తి మనసును వేధిస్తున్నదా? జిల్లావ్యాప్తంగా, ముఖ్యంగా గూడూరు, ఆ డివిజన్‌కు సంబంధించి అధికార చెలాయింపు ఈ సారి లేకుండా పోయిందన్న క్రోధమా? నియోజక వర్గాల పునర్విభజన జరిగి, గూడూరు జనరల్ అయినపుడు తన పరిస్థితి ఏమిటనేది ఒక బేలాందోళనా? మరేదైనా హృదయాంతరాళంలో దాగివుంటే కారణం వుందా? ఆధారం లేకుండా ఏవేవో వూహించడం రామచంద్రారెడ్డి వంటి మిత్రుని విషయంలో వుచితం కాదు. పెంచలయ్యను మంత్రిని చేయడం కాని, ట్రాక్టరు లోన్ల మంజూరు వ్యవహారం వంటివి కాని ఆయన విముఖతకు కారణాలు కావు. పెంచలయ్య మంత్రిత్వం ఆయనకు ఆమోదయోగ్యమైనదే; బహుశా మన జిల్లా మంత్రిత్వానికి వేమారెడ్డి పెంచలయ్య అభ్యర్థిత్వాన్నే సమర్థించి వుంటారు. ట్రాక్టర్లకు సంబంధించి ఆయన ఎప్పుడూ వ్యాఖ్యానించలేదు; అవి జనార్దనరెడ్డి తన నియోజక వర్గానికిగా అదనంగా మంజూరు చేయించిన వనుకుంటాను.

అసలు రామచంద్రారెడ్డి గారు కోటలో ఆగర్భ శత్రువులైన నల్లపరెడ్డి వారింటికి వెందుకు పోవడం ఈ అనుమానాలకు, వూహాగానాలకు ఆస్కారం కల్గించింది. అది సహజమే. ఎన్నో దశాబ్దాల క్రితం తెగిపోయిన బంధుత్వం, సంబంధం హఠాత్తుగా ఈనాడు అతుక్కున్నదంటే నమ్మడం కష్టం గదా! జగన్మోహన రెడ్డి ఇంటికి పోవడానికి రామచంద్రారెడ్డి గారు చెప్పే కారణం కూడా వేరు కావచ్చు. ఆ కుటుంబాలలో చీలిక వస్తుందంటే ప్రస్తుతానికి నమ్మడం సాధ్యమా? వాకాడు మీద, జనార్దన రెడ్డి మీద వేమారెడ్డి శాసనసభ్యుడుగా ధ్వజమెత్తడానికి వారు నల్లపరెడ్లకు సన్నిహితులుగా వున్నారనే గాని, తనకు వ్యతిరేకులని కాదు. జనార్దనరెడ్డికి రామచంద్రారెడ్డి వ్యక్తిగతంగానూ, రాజకీయంగానూ సన్నిహితుడైంది జనార్దనరెడ్డి మీద నల్లపరెడ్డి వారు కత్తి గట్టిన తర్వాతనే. అంటే జనార్దన రెడ్డి రామచంద్రారెడ్డి అనుకూల ప్రతికూలతలు నల్లపరెడ్లతో జనార్దన రెడ్డి సంబంధాన్ని బట్టి వుండినాయేగాని, ఇతర కారణాలేమీ లేవు. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకున్నపుడు నల్లపరెడ్డి వారింటికి రామచంద్రారెడ్డి ఎందుకు పోవడం ఏదో విస్ఫార విపరీత విసూత్ర వైఖరికి సూచన అనిపించడంలో ఆశ్చర్యం ఏముంది?

ఎవరెన్ని వూహాగానాలు చేసినా, ఎవరెన్ని భాష్యాలు చెప్పినా జనార్దన రెడ్డితో రామచంద్రారెడ్డి ఎటువంటి పరిస్థితుల్లోనూ తెగతెంపులు చేసుకోడు. ప్రణయకలహాల్లాగా అలుకలు బిగింపులు వారిద్దరి మధ్య ఈనాడు కొత్తేమీ కాదు. అసలు రామచంద్రారెడ్డి జనార్దన రెడ్డిని వదులుకొని జిల్లాలో చేతులు కలపడానికి ఇంకెవరున్నారు? గూడూరు నియోజక వర్గం వరకో, డివిజన్‌వరకో పరిమితం కావడానికి ఇప్పటి తన వ్యక్తి గత బలం సరిపోతుందా? ప్రస్తుతం తన సొంత 'ఇల్లు' కూడా సమైక్యంగా లేదు. నల్లపరెడ్లతో కలసి గ్రూపు కట్టగలడా? వారు ఈయన్ను గాని, ఈయన వారిని గాని నమ్మగలరా? వారే గాదు రామచంద్రారెడ్డిని జిల్లాలో ఒక్క జనార్దన రెడ్డి తప్ప ఎప్పుడైనా విశ్వాసంలోకి తీసుకోడానికి ఇంకెవరున్నారు? ఈయన ఆయన్ను, ఆయన ఈయనను వదలి పెట్టరు. వారిద్దరు దూరమవుతారనుకునే వారు, వేమారెడ్డి మారతాడనుకునే వారు వెర్రి వెంగళప్పలవుతారేమో!

రాజకీయాలలో విభేదాలు విహితాలు సర్వసాధారణం. విభేదాలు లేనపుడు వున్నవనే అపోహ ఏర్పడడానికి ఆస్కారం కల్గించకుండడం, వ్యవహరించకుండడం మంచిది.

## జమ ఖర్చుల బేరీజు

జనార్దన రెడ్డి ముఖ్యమంత్రిత్వం నుండి వైదొలగిన తర్వాత జిల్లాలో శాసనసభ్యులలో కాని, ఇతర ముఖ్యులలో కాని మార్పు ఏమైనా వుందా అని రాజకీయ పరిశీలకులు బేరీజు వేస్తున్నారు. కొత్తగా అధికారానికి వచ్చినపుడో, లేక అధికారంలో వున్నప్పుడో అయితే జమపద్దులు వుంటాయి కాని, అధికారం పోయిన తర్వాత ప్రారంభమయ్యేది ఖర్చు పద్దులేగదా! అటువంటిది మన జిల్లాలో ఏమైనా ప్రారంభమైనదా? ఇటువంటి విషయాల్లో పత్రికా ప్రకటనలను ప్రమాణాలుగా తీసుకోవడం ప్రమాదకరం. వారివారి పూర్వప్రస్తుత వైఖరులు వ్యవహార సరళులు మార్పును గాని, మార్పు లేకుండడాన్ని గాని సూచిస్తాయి.

ఇద్దరు శాసన సభ్యులు జనార్దన రెడ్డి రాజీనామా యిచ్చిన రోజే మారిపోయారని గగ్గోలుగా వుంది. వారు విజయభాస్కర రెడ్డికి సన్నిహితులైనారని. అందులో ఒకరికి త్వరలో ఏదైనా పదవీ యోగం పట్టనున్నదని విషయజ్ఞులైన ఒక శాసనసభ్యుడన్నారు. కాని అందులో ఒకరు తాను మారలేదంటున్నారు. మరో శాసనసభ్యుని వైఖరి తెలిసిందే - ఆయనకు అధికారపు ప్రాపు కావాలి; హైద్రాబాద్‌లో తనకు ఎదురులేదనే అభిప్రాయం కావాలి; స్థానికంగా తన మాట శిలాశాసనంగా చెలామణి కావాలి; తన ప్రత్యర్థి అనే వాడికి హైదరాబాదులో పచ్చి మంచినీళ్లు పుట్టకుండా వుండాలి. ప్రతి అధికారి, వుద్యోగి తన కనుసన్నలలో మెలిగేట్లు వుండాలి; తనకు పదవి వచ్చే దానికంటె ఈ హంగులు అవసరం. అందువల్ల అధికార నాయకుని అంటి పెట్టుకొని వుండడం ఆయనకు అనివార్యం. ఆ శాసనసభ్యుని సంగతి తెలిసిన వారు దురభిప్రాయ పడడానికి వీలు లేదు. కార్పొరేషన్ పదవి కొనసాగింపులో వున్న మరో శాసనసభ్యుడు అందరికీ అనుకూలుడు; ప్రత్యేకంగా ఒకరి పట్లగాఢాభిమానం, మరొకరి పట్ల తీవ్రద్వేషం ఆయన స్వభావానికి విరుద్ధం. ఆయన అనుకూల ప్రతికూలతలు సమయ

కొరవ 10 పేజీలో


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన మట్సుషిట ఎలక్ట్రిక్- జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.

# NIRMALA

INVITES YOU FOR ITS

# Ist DRAW

## HONOURABLE GUESTS

**Sri ANAM VIVEKANANDA REDDY**
Correspondent, S.V.G.S. College, NELLORE

**Sri ANAM RAMANARAYANA REDDY**
Ex-Minister, R & B, A.P.

**Sri REBALA RAMACHANDRA REDDY**
President, District Forum

**Sri DEVIREDDY RAMI REDDY**
Superintending Engineer, Somasila Project

**DATE : 22.11.92**

**TIME : 6.00 P.M.**

**VENUE : INDIRA BHAVAN**

నిర్మల
రియల్ ఎస్టేట్స్

నిర్మల కాఫీ వర్క్సు మిద్దెపైన, ట్రంక్ రోడ్, నెల్లూరు
ఫోన్స్ : 22188, 29677

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.